ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం | 04 జూన్, 2024 | పేజీలు : 04

## ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి :** తెలంగాణ ప్రజల సంక్షేమం,అభివృద్ధి కోసం మాజీ సీఎం కేసీఆర్ మాటలు స్ఫూర్తిగా తీసుకోని అందరం కలిసి కట్టుగా పనిచేయాలని, రాష్ట్ర ప్రజలకు కేసీఆర్, బిఆర్ఎస్ పార్టీ శ్రీరామ రక్ష అని నర్సాపూర్ ఎంఎల్ఏ సునీతా లక్ష్మా రెడ్డి అన్నారు. మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మెదక్ మాజీ ఎంఎల్ఏ, జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి,నర్సాపూర్ ఎంఎల్ఏ సునీతా లక్ష్మారెడ్డి, జడ్పీ చైర్మన్ హేమలత, జడ్పీ వైస్ చైర్మన్

తరువాయి 2లో

# ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

### ఉదయం 8 గంటల నుంచి కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభం

### కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్



**ప్రజాపక్షం/మెదక్ ప్రతినిధి:** మెదక్ పార్లమెంటు నియోజకవర్గంకు జరిగిన ఎన్నికలకు సంబంధించి ఓట్ల లెక్కింపు ప్రక్రియకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసినట్లు, అలాగే మూడంచెల భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారి రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం బివి.ఆర్.ఐటి కళాశాలలో, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాలలో జరగనున్న ఓట్ల లెక్కింపు కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ కేంద్రాన్ని కౌంటింగ్ అబ్జర్వర్, పటాన్చెరు, సంగారెడ్డి కౌంటింగ్ అబ్జర్వర్ వియం ప్రజాపతి, అదనపు కలెక్టర్ రెవిన్యూ వెంకటేశ్వర్లు, సంబంధిత ఏఈ ఆర్వోలతో కలసి కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కౌంటింగ్ సిబ్బందికి నిర్వహిస్తున్న ఆచరాత్మకమైన శిక్షణను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపు సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులకు దిశా నిర్దేశం చేశామన్నారు. 8 గంటల నుంచి ఈవీఎంల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం కానుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉ॥ 5 గంటలకు అబ్జర్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను బి.వి.ఆర్. ఐ టి కాలేజ్ నర్సాపూర్ లో, సంగారెడ్డి పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ బివిఆర్ఐటి ఆడిటోరియం లో ఉంటుందన్నారు. ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని మెదక్ నియోజకవర్గానికి 14 ,20 రౌండ్లు, నర్సాపూర్ 14 22 రౌండ్స్, సిద్దిపేట్ 14 20 రౌండ్లు, దుబ్బాక 14 19, రౌండ్స్, గజ్వేల్ 15 , 22 రౌండ్స్, పటాన్‌చెరు 18 , 23 రౌండ్స్, సంగారెడ్డి 14 , 21 రౌండ్స్, లలో ఓట్లు లెక్కింపు చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ 18 , 2 రౌండ్స్ ను, పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని తెలిపారు. తూప్రాన్ ఆర్డీవో జై చంద్రారెడ్డి, డిఆర్ఓ పద్మశ్రీ, సంబంధిత కౌంటింగ్ నిర్వహణలో పాల్గొనే అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




### గ్రామీణ స్థాయి నుండి

## అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదగాలి



### కలెక్టర్ ఇలా త్రిపాఠి

**ప్రజాపక్షం/ములుగు జిల్లా ప్రతినిధిః** డివైఎఫ్ఓ ఆధ్వర్యంలో ఏటూరునాగారం క్రీడా ప్రాంగణంలో ఏర్పాటుచేసిన హ్యాండ్‌బాల్ వేసవి శిక్షణ శిభిరంలో శిక్షణ పూర్తి చేసుకున్న క్రీడాకారులకు కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మెమోంటోలు అందజేశారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉండే క్రీడాకారులను దృష్టిలో ఉంచుకొని ములుగు జిల్లాలో 10 వేసవి శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేశామని వీటిలో మొత్తం 332 మంది క్రీడాకారులు శిక్షణను పూర్తి చేసుకున్నారని వారిలో 189 మంది బాలురు, 143 మంది బాలికలకు నెలరోజుల పాటు శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. వేసవి శిక్షణ శిభిరాలను గ్రామీణ ప్రాంత క్రీడాకారులు పూర్తిగా సద్వినియోగం చేసుకున్నారని, శిక్షణ శిభిరాలలో మెలకువలు నేర్చుకున్న క్రీడాకారులు రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో ప్రతిభ కనబరుస్తున్నారని అంతర్జాతీయ క్రీడాకారులుగా ఎదిగే విధంగా ప్రయత్నించాలని మీ గ్రామానికి మీ తల్లి దండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని క్రీడాకారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం ఇన్‌చార్జి జిల్లా యువజన క్రీడా అధికారి తుల రవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లాలో వాలీబాల్, హ్యాండ్ బాల్, కబడ్డీ, టైక్వాండో, సైక్లింగ్, బాక్సింగ్, జిమ్నాస్టిక్స్, క్రికెట్ క్రీడాంశాలలో 10 వేసవి శిక్షణ శిభిరాలను ఏర్పాటు చేశామని క్రీడాకారులకు శిక్షణ అందించడానికి 10 మంది శిక్షకులను నియమించామని ఈ శిక్షణ శిభిరాలలో మొత్తం జిల్లా వ్యాప్తంగా 332 మంది క్రీడాకారులు పాల్గొని శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ తుల రవి, డిపిఆర్ఓ రఫిక్, ఎల్‌డిఎం రాజ్‌కుమార్, హ్యాండ్‌బాల్ కోచ్ పి కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అదరొద్దు..బెదరొద్దు

### ముగింపు ఉత్సవాల్లో పల్లా, ఎర్రబెల్లి

**ప్రజాపక్షం/జనగామప్రతినిధి:** తెలంగాణ వచ్చింది కేసీఆర్ పోరాటం, అమరుల త్యాగాల వలనే. అధికార కాంగ్రెస్ ఎన్నిక కుయుక్తులు, కుట్రలు చేసినా అదరొద్దు..బెదరొద్దని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరావు బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో సోమవారం బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగింది. జాతీయ జెండా, గులాబి జెండాను ఎగరవేశారు. అమరుల స్థూపం, తల్లి తెలంగాణ విగ్రహం వద్ద నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా పల్లా రాజేశ్వర్‌రెడ్డి, దయాకర్‌రావు మాట్లాడుతూ 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంలో తెలంగాణ వచ్చిందన్నారు. దానికి నాయకత్వం వహించి ముక్కోటి తెలంగాణ ప్రజల్ని ఏకం చేసి డిల్లీపై దండయాత్ర చేస్తేనే తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ ముందే గుర్తిస్తే ఇంత మంది అమరులు అయ్యేవారా అని ప్రశ్నించారు. తెలంగాణ సోనియమ్మ ఇచ్చిందని చెబుతున్న కాంగ్రెస్ ఎన్ని పోరాటాలో వచ్చిందనే విషయాన్ని మాత్రం చెప్పడం లేదన్నారు. కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా అదరొద్దు..బెదరొద్దన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఏ తాటికొండ రాజయ్య, జిల్లా పరిషత్ ఛైర్మన్ గిరబోయిన అంజమ్మ, మున్సిపల్ ఛైర్ పర్సన్ పోకల జమున, ఎడవెల్లి కృష్ణారెడ్డి, గాంధీనాయక్, గద్దల నర్సింగరావు, పసుల ఎబెల్, ఇర్రి రమణారెడ్డితో పాటు వివిధ మండలాల జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు. అనంతరం హాస్పటల్‌లో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు.



# తెలంగాణ ఉద్యమకారులకు సన్మానం



**ప్రజాపక్షం/గార్ల :** తెలంగాణ రాష్ట ఉద్యమంలో తమ చదువులను భవిశ్యత్తును పనంగా పెట్టి పోరాడిన మలి దశ ఉద్యమ కారులను రాష్ట ప్రభుత్వం అన్నివిదాలుగా ఆదుకుంటుందని మండల కాంగ్రేస్ యూత్ అధ్యక్షుడు గుగులోత్ శ్రీను అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దశాబ్దిఉత్సావాల సందర్బంగా తెలంగాణ రాష్ట సాదన ఉద్యమంలో పాల్గోని పోరాడిన గార్ల మండల మలిదశ ఉద్యమ కారులను సోమవారం నాడు స్దానిక వర్తక సంఘ భవణంలో యూత్ కాంగ్రేస్ మండల అధ్యక్షుడు గుగులోత్ శ్రీను దంపతులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్బంగా ఉద్యమకారులు మాట్లాడుతూ తెలంగాణ రాష్టం ఏర్పడితే నిరుద్యోగ యువతకు ఉపాది అవకాశాలు వస్తాయని అన్ని వర్గాల ప్రజల బ్రతుకులు బాగుపడతాయని, తమ విలువైన సమయన్ని పనంగా పెట్టి కుటుంబాలను వదులుకొని పోరాటాలు చేసి వందల కేసులలో ఇప్పటికీ కోర్టుల చుట్టూ తిరుగుతుంటే, అ ఎందరో బిడ్డల త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణలో గద్దె నెక్కిన గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల గా ఉద్యమ కారులను, అమరవీరుల కుటుంబాలను వంచించి మోసం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రేస్ పార్టీ ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను నెరవేర్చి తమ చిత్తశుద్దిని నిరూపించుకోవాలని అన్నారు. ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి సన్మానించిన గుగులోత్ శ్రీను దంపతులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో గార్ల మండల మలిదశ ఉద్యమకారులు, యూత్ కాంగ్రేస్ నాయకులు పాల్గోన్నారు.

## ప్రజల సంక్షేమం కోసం కలిసికట్టుగా పనిచేద్దాం

(మొదటిపేజీ తరువాయి)

లావణ్య రెడ్డి, మాజీ ఎంఎల్ఎ శశిధర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ తో కలిసి జాతీయ జెండాను, బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ వచ్చుదో..కేసీఆర్ సచ్చుడో అనే నినాదం తో కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్ష చేశారని తెలిపారు. మలి దశ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని, శ్రీకాంతాచారి, వేణుగోపాల్ రెడ్డి, పోలీసు కిష్టాన్నను గుర్తు చేసుకొని పద్మా దేవేందర్ రెడ్డి భావోద్వేగానికి గురైయ్యారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం తెలంగాణ సాధించుకున్నామని, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా నీళ్లు అందించడం జరిగిందని, మెదక్ జిల్లాలో అనేక చెక్ డ్యామ్ లు కట్టారని, 1.30 లక్షల ఉద్యోగాలను సాధించుకున్నామన్నారు. కేసీఆర్ అడుగుజాడల్లో ఉంటూ ప్రజల సంక్షేమం కోసం ఉద్యమిస్తామని వివరించారు. తెలంగాణ వచ్చాక కేసీఆర్ నాయకత్వంలో దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ మామిళ్ల ఆంజనేయులు, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, ఆర్కె శ్రీనివాస్, భీమరి కిషోర్, మాజీ కౌన్సిలర్ చంద్రకళ, హవేళిఘనాపూర్ ఎంపీపీ శేరి నారాయణ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లాలోని మండల పార్టీ అధ్యక్షులు, జడ్పీటీసీలు,ఎంపీపీలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మంగపేట:** మంగపేట మండలం వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల లక్ష్మీనర్సాపూర్ గ్రామం లో నిరుపేద కుటుంబానికి చెందిన ఈసం రామనాధం ఇటీవల అనారోగ్యం తో మృతి చెందాడు. మృతుని కుటుంబాన్ని సోమవారం రోజున కన్నీరు మున్నీరు అవుతున్న వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి, ఓదార్చి ఐదు వేల రూపాయలు శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిశ నాగరమేష్ వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో ట్రస్ట్ సభ్యులు బాడిశ నవీన్, ఇందారపు రమేష్,మహేష్, శివాజీ,శివ గ్రామ పెద్దలు కుర్సం విష్ణుమూర్తి, పాల్గొన్నారు.

## దేశరాజుపల్లి వాసి త్రిమోతికి డాక్టరేట్



**ప్రజాపక్షం/కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని దేశరాజుపల్లి గ్రామానికి చెందిన దాసరి త్రిమోతి కాకతీయ యూనివర్సీటిలో డిపార్ట్మెంట్ ఆఫ్ మైక్రో బయాలజీ విభాగంలో డాక్టరేట్ పట్టా సాధించారు. సూపర్వైజర్ డాక్టర్ ఎడ్ల సుజాత ఆధ్వర్యంలో పిహెచ్డి పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా త్రిమోతి మాట్లాడుతూ.... నిరుపేద కుటుంబంలో జన్మించిన తనను తన మేనత్త కీర్తిశేషులు దాసరి సారక్క కుట్టు మిషన్ కుట్టి తన చదువు కోసం అహర్నిశలు కృషి చేసి తన సహకారంతో డాక్టరేట్ సాధించడం ఎంతో గర్వంగా ఉందని, తన మేనత్త బ్రతికి ఉంటే ఎంతో సంతోషించేదని ఆవేదన వ్యక్తం చేశారు. తాను సాధించిన డాక్టరేట్ పట్టాను తన మేనత్తకు అంకితం చేస్తున్నానని అన్నారు. ప్రస్తుతం కాకతీయ మెడికల్ కళాశాలలో వీఆర్డిఎల్ ల్యాబ్ లో సైంటిస్ట్గా ఉద్యోగం చేస్తున్నానన్నారు. కాగా డాక్టరేట్ పొందిన త్రిమోతి కి గ్రామానికి చెందిన రంజీత్, తిరుపతి, ఆసిఫ్, కృష్ణకుమార్, శశి కుమార్, రాజ్ కుమార్, వినయ్, మన్వేష్, బిక్షపతి, మధు, కమల్, కుమార్, రంజాన్, ధనాకర్, రత్నాకర్, గ్రామ పెద్దలు, మండల నాయకులు, పలువురు అభినందనలు తెలిపారు.

## రెడ్క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**ప్రజాపక్షం/దామెర:** మండలంలోని ల్యాదెళ్ల గ్రామంలో ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ, హన్మకొండ మొబైల్ మెడికేట్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో 60 ఏళ్లు పైబడిన వయోవృద్ధులకు ఉచిత సంచార వాహన వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్క్రాస్ సొసైటీ ఛైర్మన్ డాక్టర్ విజయచందర్రెడ్డి, వైస్ ఛైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి ఆదేశానుసారం బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందచేశారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం డిపార్టుమెంటు ఆఫ్ ఎంపవర్మెంటు ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటీస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహకారంతో 60 ఏళ్లు పైబడిన వయో వృద్ధులకు వారి ఇంటి వద్దనే సేవలు అందించారు. ఈ శిబిరంలో రెడ్క్రాస్ డాక్టర్లు కిషన్ రావు, మదన్మోహన్రావు, రెడ్క్రాస్ సిబ్బంది గుళ్లపెల్లి శివకుమార్, గంగాధర్, అనిల్, రమేశ్, పోశాలు, శ్రీకాంత్, సుమంత్, గ్రామస్థులు, వృద్ధులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ లెక్చరర్ల ఆధ్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు



**ప్రజాపక్షం/హన్మకొండ టౌన్ :** రిటైర్డ్ లెక్చరర్ల అసోసియేషన్ ఆద్వర్యంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు హన్మకొండలో జరిగాయి. పులి సారంగపాణి అధ్యక్షతన జరిగిన ఈ కాదశాబ్ది ఉత్సవాల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ తాను తొలి దశ, మలి దశ ఉద్యమాలలో స్వయంగా పాల్గొన్నానని నాటి ఉద్యమ ఘట్టాలను వివరించారు. తొలి దశ ఉద్యమంలో 369 మంది అమరులయ్యారని, మలి దశ ఉద్యమంలో 1200 మంది అమరులయ్యారని అన్నారు. ఈ కార్కమంలో మలిదశ ఉద్యమంలో 42 రోజులపాటు ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన డి.సత్యనారాయణ రావు,వెంకటేశ్వరరావు,డాక్టర్ పాక వెంకటేశ్వర్లు,సాంబయ్యను, పాటలు, కవిత్వాల రూపంలో పాలు పంచుకున్న డాక్టర్ లక్ష్మణ్ రావును, డాక్టర్ మార్క శంకర్ నారాయణను సంఘం నాయకులు సన్మానించారు.ఈ సభలో బి.మల్లారెడ్డి, బి.కృష్ణమూర్తి, రాజయ్య ప్రసంగించగా పుల్లయ్య,రంగారెడ్డి, మురళీదర్, మధు, డి.మనోహర్,బి.రవిందర్ రావు, వెంకటయ్య, పల్గొన్నారు.

## నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



**ప్రజాపక్షం/కొత్తగూడ:** నకిలీ విత్తనాలు అమ్మినట్లయితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ రమాదేవి, మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, ఎస్ఐ దీలిప్ లు హెచ్చరించారు. సోమవారం మండల కేంద్రంలోని విత్తనాల విక్రయ దుకాణాల్లో విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. నిల్వ, అమ్మకాల రిజిష్టర్లు పరిశీలించారు. అనంతరం మట్లాడుతూ రైతులకు నిర్ణితమైన ధరతో అమ్మాలని అన్నారు. ఎవరైన నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తిసుకుంటామని హెచ్చరించారు.

## బీరప్ప ఆలయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం, భీరప్ప జాతరలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ.... ప్రజలంతా సంతోషంగా ఉండాలని ఆ దేవున్ని కోరుతున్నామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాయినేని తిరుపతి రావు, ఉప్పల్ గ్రామ నాయకులు కురుమ సంఘం, యాదవ సంఘం నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సొసైటీ చైర్మన్ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



**ప్రజాపక్షం/గీసుకొండ:** మండలంలోని వంచనగిరి గ్రామానికి చెందిన సొసైటీ ఛైర్మన్, బీఆర్ఎస్ నాయకుడు కొల్లూరి రవీందర్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి గాయాలయ్యాయి. కాగా వరంగల్ లోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నందున విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సోమవారం పరామర్శించి రవీందర్ ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు.

## గాలివానకు కుప్పకూలిన షెగ్రిగేషన్ షెడ్



**ప్రజాపక్షం/వేలేరు:** హనుమకొండ జిల్లా వేలేరు మండలకేంద్రంశివారులో గతప్రభుత్వ హయంలో ఉపాధి హామీ పథకం ద్వారా దాదాపుగా రెండు లక్షల రూపాయలతో నిర్మించిన షెగ్రిగేషన్ షెడ్ ఆదివారం రాత్రి గాలివానకు కుప్పకూలిందని గ్రామపంచాయితీ కార్యదర్శి జూల రవికుమార్ తెలిపారు.

## విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు




**మన తెలంగాణ/బచ్చన్నపేట:** పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ రోజున ఏ పార్టీ గెలిచినా విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదని ఎవరైనా అతి క్రమిస్తే వారిపై ఎన్నికల కోడ్ ఉల్లంఘన కింద కేసులు నమోదు చేయబడతాయని ఎస్ఐ కంకల సతీష్ కుమార్ తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ నేడు భువనగిరిలో నిర్వహించబడే ఓట్ల లెక్కింపు కార్యక్రమం ఉన్నందున 144 సెక్షన్ అమలు చేయబడటంతో పాటు ఎలాంటి ఊరేగింపులు సభలు సమావేశాలు నిర్వహించేందుకు అనుమతులు లేవు అని తెలియజేస్తున్నాము. ఇందుకు పలు పార్టీల నాయకులు సహకరించాలని వెల్లడించారు.

## గాయపడ్డ రవిని పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్సార్



**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి:** నిన్న రాత్రి జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండల కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కొత్తపల్లిగోరి మండలం నిజాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ముఖ్య నేత బొమ్మకంటి రవి గాయపడి, పరకాలలోని లలితా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. కాగా, విషయం తెలుసుకున్న భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆసుపత్రికి వెళ్లి, రవి ఆరోగ్య వివరాలు డాక్టర్ ను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా ఉండాలని, ఎల్లవేళలా అండగా ఉంటానని అన్నారు. ఈ పరామర్శ లో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ నేత బొట్ల రవి సామ్రాట్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి నరేందర్ రెడ్డి పరామర్శ



ప్రజాపక్షం/రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లి గ్రామానికి చెందిన జినుగు విజేందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా బాధిత కుటుంబాన్ని సోమవారం బాధిత కుటుంబ సభ్యులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు వెం నరేందర్ రెడ్డి పరామర్శించారు. అనంతరం ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకటేశ్వర్లు చేతికి గాయం తో బాధపడుతుండడంతో ఆయనను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గుడి రామచంద్రారెడ్డి, వశపాక ఎల్లయ్య, మెరుగు రంజిత్ గౌడ్, ముద్రబోయిన వంశీ, సాయి పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు ఉత్సవాలు



ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి: జయశంకర్ భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు, అధ్యక్షుడు కేసిఆర్, భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి ఆదేశాల మేరకు భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ముగింపు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్, మున్సిపల్ చైర్పర్సన్ సెగ్గెం వెంకట, రాణి సిద్ధు, జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ సమావేశ మందిరంలో భూపాలపల్లి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. వంద పడకల ఆసుపత్రిలో పేషంట్స్ కి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, భూపాలపల్లి పట్టణ జిల్లా నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గండ్ర యువసేన నాయకులు, జాగృతి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు యూనిఫాంలను సకాలంలో అందజేయాలి..

ప్రజాపక్షం/బెజ్జంకి: ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులను త్వరితగతిన పూర్తి చేసి సకాలంలో అందజేయాలని సిద్దిపేట జిల్లా డిఈవో శ్రీనివాస్ రెడ్డి సూచించారు.సోమవారం మండల కేంద్రంలోని గాగిళ్ళాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన మహిళా కుట్టు మిషన్ కేంద్రాలను అకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలు పునఃప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులకు అందించేందుకు సిద్ధం చేయాలని సూచించారు.వీరి వెంట ఐకేపి ఏపిఎం నర్సయ్య,సిసిలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణంలో క్రీడలు ఎక్కడ?




ప్రజాపక్షం/గోవిందరావుపేట: గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా మొదలుపెట్టిన కార్యక్రమాలలో విద్యార్థుల కొరకు ప్రత్యేకంగా ఏర్పరిచిన క్రీడా ప్రాంగణాలు అందులో ఒకటి. ఈ క్రీడా ప్రాంగణాల వలన విద్యార్థులకు శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి అన్న ఉద్దేశ్యంతో గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ మహోత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ఆది లోనే అంతమవడం వింతగా ఉంది. గత రెండు సంవత్సరాల కిందటే క్రీడా ప్రాంగణాలు ప్రారంభోత్సవం అయిన బోర్డుల మీద అక్షరాలకే పరిమితమై క్రీడా ప్రాంగణాలు అడవికి అంకితమై అసలుకు క్రీడా ప్రాంగణాలు ఎక్కడ ఉన్నాయో తెలియని అయోమయ స్థితిలో ఆయా గ్రామాల ప్రజలు ఉన్నారు. ఇకనైనా నూతన ప్రభుత్వం అయిన కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకొని క్రీడా ప్రాంగణాలను అడవిలో కాకుండా గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల యందు నిర్మించాలని వాటికి సంబంధించిన క్రీడా పరికరాలను నూతనంగా మరల ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## యువత స్వశక్తితో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



ప్రజాపక్షం/వేలేరు: నేటియువత ఉన్నత చదువులు చదివి ప్రభుత్వఉద్యోగాలకోసం ఎదురుచూసి జీవితాలను నాశనం చేసుకోకుండా స్వశక్తితో ఎదిగి ఉన్నత శిఖరాలను అధిరోహించి నేటిసమాజంలో ఆదర్శంగా జీవించాలని హనుమకొండ జిల్లా వేలేరు మండలయూత్అధ్యక్షుడు వేలేరు గ్రామమాజీఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ అన్నారు.సోమవారం వేలేరు మండల కేంద్రంని అంబేద్కర్ చౌరస్తా సమీపంలో ప్రొ,గద్దల పూర్ణచందర్ ఆధ్వర్యంలో ''యెల్లో ఇరాని కేఫ్'' సెంటర్ ప్రారంభోత్సవంలో పాల్గొని మాట్లాడారు నేటి యువత ఎంతో ఉన్నత చదువులు చదివి ఉద్యోగాలకోసం ఎదురు చూడడంవలన సకాలంలో ఉద్యోగాలు రాకపోవడంతో విలువైన జీవితాలను నాశనం చేసుకోకుండా స్వశక్తితో ఇలాంటి స్వయం ఉపాధిద్వారా జీవిస్తూ ఇతరులకు కూడా జీవనోపాధిని కల్పిస్తూ సమాజంలో ఆదర్శంగా జీవించాలని కోరారు కార్యక్రమంలో ప్రొ,గద్దల పూర్ణచందర్,అత్తెన రాజేందర్,రాజుయాదవ్,బైరి అనిల్,ఎం కేదారి,సంపత్,ఎం చిరాయిలు,రాంరెడ్డి,సలీ మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ తప్పిదాలకు బాధ్యులెవరు?



ప్రజాపక్షం/గోవిందరావుపేట: 163 జాతీయ రహదారిపైన అధిక బరువుతో ప్రయాణిస్తున్న ఇసుక లారీల వలన ఇటు ప్రజలకు, మూగ జీవాలకు ఎంతో నష్టం వాటిల్లుతున్న సంగతి అందరికి విధితమే. గోవిందరావుపేట మండలం తాడ్వాయి మండల పరిధిలో సుమారు 16 కిలోమీటర్ల దూరం, ఈ దూరంలో మధ్యలో దట్టమైన అడవులు ఉండడం వలన ఎవరు ఇష్టానికి వారు ఇష్టారాజ్యంగా అధిక స్పీడ్తో అధిక బరువుతో వాహనాలు నడపడం వలన మనిషి ప్రాణాలకు మూగ జీవుల ప్రాణాలకు బాధ్యులు ఎవరని ఇష్టారాజ్యంగా తిరుగుతున్న లారీలను ఎవరు అరికట్టాలని ప్రజలు అనుకుంటున్నారు. ఇకనైనా అధికారులు వారి ఇష్టారాజ్యంగా వెళ్తున్న వారి వాహనాలను వారి ఆగడాలకు ఆనకట్టలు వేయాలని అధిక స్పీడ్తో అధిక బరువుతో వెళుతున్న ఇసుక లారీలను క్షుణ్ణంగా పరీక్షించి పంపాలని మూగ జీవాల ప్రాణాలకు ఎలాంటి ముప్పు వాటిల్లకుండా తగు జాగ్రత్తలు అధికారులు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## యువ మోర్చా కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి




ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి: ప్రతి యువమోర్చా కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి పార్టీ అభివృద్ధి కృషి చేయాలని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. సోమవారం బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బలరాం మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి ప్రతి యువ మోర్చా కార్యకర్త కృషి చేయాలని, రాబోయే రోజుల్లో బిజెపిని అధికారం దిశగా అడుగులు వేసే విధంగా ప్రతి కార్యకర్త పాటు పడాల్సిందిగా కోరారు. బిజెపి యువమోర్చా కమిటీ జిల్లా ఉపాధ్యక్షులుగా దుగ్గినేని దుర్గప్రసాద్(భాను), మేరుగు కృష్ణమూర్తి, కల్లెపు ప్రవీణ్, రెడ్డి రంజిత్, అజ్మీర రాజేష్, ప్రధాన కార్యదర్శులుగా కత్తి హరీష్గౌడ్, మాదరి శ్రీకాంత్, జిల్లా కార్యదర్శులుగా కంచు కుమారస్వామి, , జిల్లా కార్యవర్గ సభ్యులుగా ప్రశాంత్, మణికాంత్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు జవహర్, జిల్లా కార్యదర్శి రవీంద్రచారి, కిసాన్ మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు జినుకల క్రిష్ణకర్రావు, గిరిజన మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, పాల్గొన్నారు.

## రైతులకు తప్పని సరిగా రశీదు ఇవ్వాలి



ప్రజాపక్షం/మునిపల్లి : రైతులు ,ఎరువులు ,విత్తనాలు, కొనుగోలు చేస్తే అందుకు సంబంధించిన రశీదును తప్పని సరిగా ఇవ్వాలని ఫర్టిలైజర్ షాపుల డీలర్లకు రాయికోడ్ డివిజన్ ఏడిఏ సత్యనారాయణ సూచించారు. ఈ సందర్బంగా సోమవారం నాడు మండలం లోని బుదేరా చౌరస్తాలో గల ఫర్టిలైజర్ షాపులు ,విత్తన దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. అనంతరం డీలర్లకు లైసెన్స్లు ,విత్తన నిల్వలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు విత్తనాలు ,ఎరువులను అధిక ధరలకు అమ్మొద్దన్నారు. అమ్మినట్లు తమకు సమాచారం అందితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట ఏఈఓ స్నేహ డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జోరుగా విత్తనాలు విత్తుకున్న రైతులు



ప్రజాపక్షం/నెక్కొండ: ఆదివారం రాత్రి కురిసిన భారీ వర్షానికి వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో మెజార్టీ రైతులు పత్తి గింజలు పంట చేలల్లో నాటారు. ఒక్కసారిగా గ్రామాలలో అప్రకటిత కర్ఫ్యూలాగా నిశ్శబ్దంగా ఉన్న పల్లె సీమలు ఇంటిల్లిపాది చిన్న, పెద్ద, పిల్ల, పాప, ముసలి అనకుండా అదును తప్పిపోతుందేమో అనే ఆందోళనతో ఇంటిల్లిపాది పంట చేలల్లో పత్తి గింజలు నాటారు. ఇక మరుసటి వర్షంతో గింజలు మొలకెత్తుతాయని ఆశతో రైతన్న ఎదురు చూడడమే తర్వాత, వర్షాలు పడని యెడల విద్యుత్ మోటార్లతో పత్తి విత్తనాలు మొలకెత్తేలా నీటిని వదిలి పత్తి మొక్కలను కాపాడుకునే నైజం రైతన్నది.

## తాటిపాముల వెంకట్రాములుకు సన్మానం



ప్రజాపక్షం/వరంగల్ ప్రతినిధి : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వరంగల్ హంటర్ రోడ్డులోని ఢీ కన్వెన్షన్ హాల్లో సోమవారం తెలంగాణ అమరవీరుల కుటుంబాల వారిని, తొలిదశ, మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సన్మాన కార్యక్రమాన్ని వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రిటైర్డ్ ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, సీతక్క, మాజీ ఎంపీలు, తెలంగాణ జేఏసీ మాజీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్లు, ఎంఎల్ఏలు హాజరై పలువురు ఉద్యమకారులను సన్మానించారు. తెలంగాణ తొలిదశ, మలిదశ ఉద్యమకారుడు, సిపిఐ రాష్ట్ర నాయకులు తాటిపాముల వెంకట్రాములును ఎంఎల్ఏ నాయిని రాజేందర్రెడ్డి శాలువాతో సన్మానించారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలు నెరవేర్చేందుకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు



ప్రజాపక్షం/నర్సాపూర్: నర్సాపూర్ పట్టణంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మాజీ మంత్రి హరీష్ రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరీష్ రావు ఆయురారోగ్యాలతో ఐశ్వర్యాలతో నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్, వైస్ చైర్మన్ నయీముద్దీన్, కౌన్సిలర్లు కంబల్ల రామచందర్, బిక్షపతి, సరిత ఆంజనేయులు గౌడ్, మండల అధ్యక్షులు శేఖర్, మార్కెట్ ఆత్మ కమిటీ చైర్మన్ శివకుమార్, నాయకులు షేక్ హుస్సేన్, జ్ఞానేశ్వర్ సత్యం గౌడ్, నాగభూషణం, శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు గౌడ్, కొండ కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణ వేడుకలకు ఆహ్వానాన్ని అందుకున్న మాజీ సర్పంచ్


తెలంగాణ ప్రభుత్వ ఆహ్వానం
తెలంగాణ రాష్ట్ర అవతరణ పదేళ్ళ పండగ సంబరాలు
జూన్ 2న 2024, ఉదయం 10 గంటలకు
పరేడ్‌గ్రౌండ్, సికింద్రాబాద్ నందు
గౌరవ ముఖ్యమంత్రివర్యులు
శ్రీ ఎనుముల రేవంత్‌రెడ్డి గారు
జాతీయ పతాకావిష్కరణ చేసి గౌరవ వందనం స్వీకరిస్తారు
1. ఈ కార్డును మీతో తీసుకువచ్చి మీకు కేటాయించిన సీటులో 9 గం॥ 30 ని॥ కల్లా కూర్చోవాలి.
2. ముఖ్యమంత్రిగారు వెళ్లిన తర్వాత మాత్రమే ఆహ్వానితులు వెళ్లాలని కోరడమయింది.
3. ఈ కార్డును ఇతరులకు బదిలీ చేయరాదు.

ప్రజాపక్షం/నెక్కొండ: నెక్కొండ మండలం అమీన్పేట్ గ్రామ మాజీ సర్పంచ్ గరికపాటి హనుమంతరావును తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం జూన్2న హైదరాబాద్లో నిర్వహించిన పది సంవత్సరాల తెలంగాణ ఆవిర్భావ వేడుకలకు తెలంగాణ ప్రభుత్వం వేడుకలకు ఆహ్వానించింది. ఈ అరుదైన ఆహ్వానాన్ని అన్ని రాజకీయ పక్షాలు, మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు, అధికారులు అన్ని వర్గాల ప్రజలు హనుమంతరావును అభినందించారు.

## రికార్డులు సకాలంలో అందకపోతే చర్యలు : ఎంపిడివో బాబు



**ప్రజాపక్షం/ కమలాపూర్:** మండల పరిషత్ కార్యాలయంలో సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం అధికారులు నిర్వహించారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి గుండె బాబు మాట్లాడుతూ... తప్పనిసరిగా సామాజిక తనిఖీ బృందానికి కావాల్సిన రికార్డులన్ని సకాలంలో అందజేసి కమలాపూర్ మండలంలో జరిగే 15వ విడత సామాజిక తనిఖీ ఒక ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని సామాజిక తనిఖీ బృందాన్ని, పంచాయతీ కార్యదర్శులను, ఉపాధీ హామీ సిబ్బందిని కోరారు. లేనియెడల చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఆర్‌పి చెన్నకేశవులు మాట్లాడుతూ... కమలాపూర్ మండలంలో తేది. 01.04.2023 నుండి తేది. 31.03.2024 వరకు 335 పనులకు గాను ఉపాధీ పథకంలో రూ. 4.8 కోట్ల ఖర్చు చేయడం జరిగిందని, ఈ మొత్తానికి రేపటి నుండి మండలంలో వివిధ గ్రామపంచాయతీలలో డిఆర్‌పిల సహాయంతో టీములుగా ఏర్పడి సామాజిక తనిఖీ బృందం నిర్వహించడం జరుగుతుందని, కావున సామాజిక తనిఖీ బృందానికి ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధీ హామీ సిబ్బంది సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపివో రమేష్, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధీ హామీ సిబ్బంది పాల్గొన్నారు.

## అభిమానానికి తడిసి ముద్దయిన హరీష్ రావు..



**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి:** సిద్దిపేట ఎంఎల్ఏ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు జన్మదినోత్సవం సందర్భంగా హరీస్ రావుకు శుభాకాంక్షలు తెలియజేయడానికి అభిమానులతో సిద్దిపేట జిల్లా పరిషత్ పార్టీ కార్యాలయం కిక్కిరిసి పోయి కోలహలంగా మారింది.ఉదయం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్,యాదవరెడ్డి,రసమయి బాలకిషన్,నందిని సిదారెడ్డి,దేవిప్రసాద్,ఫరుక్ హుస్సేన్,విరహత్ అలీ,వంటేరు ప్రతాప్ రెడ్డి,జిల్లా పార్టీ కార్యాలయంలో మాజీ ఎంఎల్ఏ సతీష్ బాబు,జడ్పీ చైర్మేన్ రోజా రాధకృష్ణ శర్మ,మున్సిపల్ చైర్మేన్ మంజుల రాజనర్సు,పార్టీ శ్రేణులు,నాయకులు,అభిమానులు తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాలను ఏర్పాటు చేశారు.పాత బస్టాండ్ వద్ద అన్న దాన కార్యక్రమాన్ని నిర్వహిం

## సభ్యులు లేక సమావేశం వాయిదా

**ప్రజాపక్షం/బెజ్జంకి:** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే సర్వసభ్య సమావేశం వాయిదా పడింది.ఎంపిటిసి సభ్యులు హాజరు కాక పోవడంతో సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపిపి లింగాల నిర్మల తెలిపారు.

# చెట్లను తొలగించిన పోలీసులు..శభాష్ పోలీస్ అంటున్న ప్రజలు

**ప్రజాపక్షం/చిట్యాల:** చిట్యాల మండలంలో ఆదివారం గాలి వాన బీభత్సం సృష్టించింది. వీచిన ఈదురుగాలుల తో కురిసిన వర్షానికి మండలంలో ప్రధాన రహదారులపై చెట్లు కరెంటు స్తంభాలు విరిగిపడడంతో ప్రయాణికుల రవాణా ఎక్కడికక్కడ స్తంబించగా బస్సులు కూడా వెళ్లాల్సిన గ్రామాలకు వెళ్లకపోవడంతో వర్షములో చంటి పిల్లలను లగేజి ని ఎత్తుకొని కష్టంగానే ప్రయాణికులు ఇళ్లలోకి చేరుకున్నారు. రాత్రి కావడంతో కొంతమంది అయితే బస్సు ఎక్కడ దిగారో అదే గ్రామాల్లో బస చేశారు. సోమవారం కూడా రవాణా ఎక్కడికక్కడ స్తంభించుకోవడంతో కనీసం రోడ్లు, కరెంటు సంబంధిత అధికారులు సరి అయిన సమయంలో స్పందించకపోవడంతో సోమవారం స్థానిక ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు రంగంలోకి దిగి ఉదయము నుండి సాయంకాలం నాలుగు గంటల వరకు జెసిబి ల సహాయంతో రోడ్లపై విరిగిపడిన చెట్లను స్తంభాలను క్లియర్ చేసి వాహనదారులను ప్రయాణికుల ప్రయాణాన్ని సులువతరంగా చేసిన పోలీసులకు ప్రజలు చిట్యాల పోలీస్ శభాష్ అంటూ హర్ష రేఖలు ముంతెత్తారు. ఎస్సై శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ తెలిపిన వాతావరణ వివరాల ప్రకారం తెలంగాణలో నైరుతి రుతుపవనాల తో వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రజలు ఎవరైనా కూలిపోయే స్థితిలో ఉన్న ఇంట్లో ఉండొద్దని, వర్షములో తడిసి తడిగ ఉన్న కరెంటు స్తంభాలను ముట్టుకో రాదని ఆయన మండల ప్రజలను కోరారు. పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ఏ.రవి, నవీన్, లాల్సింగ్, అస్లాం జానీ పాల్గొన్నారు.




## సంబరాలకు సిద్ధంగా ఉండండి: వైస్ ఎంపిపి



**ప్రజాపక్షం/కౌడిపల్లి:** పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వెంకట్ రామ్ రెడ్డి 2 లక్షల మెజారిటీతో గెలుపొందడం ఖాయమని వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా తెలిపారు. సోమవారం రోజు మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రెండు లక్షల మెజారిటీతో మెదక్ బిఆర్ఎస్ అభ్యర్థి వెంకటరామిరెడ్డి విజయం సాధిస్తారని సంబరాలకు సిద్ధంగా ఉండండి కార్యకర్తలకు రామా గౌడ్ పిలుపు 100 కోట్లతో ట్రస్ట్ ఏర్పాటు చేసి పేద విద్యార్థులకు పై చదువులకు ఖర్చు చేయడం జరుగుతుందని పేదింటి ఆడపిల్లలకు పెండ్లిలకు ప్రతి మండల కేంద్రాలలో ఒక రూపాయికి ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తారని గెలిచిన వెంటనే ఈ కార్యక్రమాలు అమలు చేస్తారని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలు రైతు బంధు రైతు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, మిషన్ భగీరథ, మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి మంచి నీరు, వృదులకు వితంతువులకు వికలాంగులకు పింఛన్లు కెసిఆర్ కిట్టు, కల్యాణ లక్ష్మీ, షాదీ ముభారక్, దళిత బంధు, బీసీ బంధు, ఇలాంటి మరెన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సహకారంతో మండలం నుంచి 3 వేల మెజార్టీ అందిస్తామని ప్రజలు బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి వెంకటరామిరెడ్డి ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించుకోవడం ఖాయమని మెదక్ గడ్డ టిఆర్ఎస్ అడ్డా అని ఆయన తెలిపారు.

## కొత్తపల్లి బ్రిడ్జ్‌కు ఇరువైపులా రోడ్డు నిర్మాణం చేపట్టండి



**ప్రజాపక్షం/పాపన్నపేట:** మెదక్ బొడ్మట్‌పల్లి రహదారిపై ఉన్న కొత్తపల్లి బ్రిడ్జ్ కు ఇరువైపులా బీటీ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేస్తూ మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి ఆర్ అండ్ బి సెక్రటేరియట్ అధికారులకు సోమవారం వినతి పత్రం అందజేశారు. కొత్తపల్లి బ్రిడ్జికు ఇరువైపులా బీటీ రోడ్డు (డాంబర్ రోడ్డు) వేసి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలనే వారు డిమాండ్ చేశారు. లేని పక్షంలో హైదరాబాద్ లోని ఆర్అండ్‌బి, సిఈ కార్యాలయం ముట్టడిస్తామన్నారు. ఆయన వెంట యూసుపేట, ఆరేపల్లి నాయకులు ఉన్నారు.

## రైతుల సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతిపత్రం



**ప్రజాపక్షం/పాపన్నపేట:** రైతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బిజెపి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ మాట్లాడుతూ, వర్షాకాలం సీజన్ ప్రారంభమైనప్పటికీ సకాలంలో విత్తనాలు అందుబాటులో ఉంచడం లేదని ఆరోపించారు. అంతేకాకుండా గత ప్రభుత్వం ప్రధానమంత్రి ఫసల్ భీమ యోజన అమలు చేయకపోవడం వల్ల రైతులకు అతీవృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన నష్టపరిహారం అందలేదన్నారు. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రుణమాఫీ వెంటనే చేపట్టాలన్నారు. లేకుంటే ధర్నాలు, రాస్తారోకోలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నాయకులు నాని ప్రసాద్, నాయకులు వెంకట్, రాములు శివ పాల్గొన్నారు.

## గాలి బీభత్సానికి గూడు చెదిరిన కుటుంబం



**ప్రజాపక్షం/కేసముద్రం :** మండల కేంద్రంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ లోని పేద కార్మిక దళిత వర్గానికి చెందిన కొమ్ము ఏకాంత లచ్చయ్యల ఇల్లు గాలి బీభత్సానికి భారీ నష్టం వాటిల్లింది. వీరు రోజువారి కూలి పని చేసుకుంటూ జీవనం గడుతారు. వీరికి ఇద్దరు కుమార్తెలు కలరు కావున ప్రభుత్వం నుంచి వచ్చేటువంటి ఆర్థిక సహాయాన్ని అందజేయాల్సిందిగా బాధితులు కోరుతున్నారు. ఇంటి యజమాని అయిన లచ్చయ్య కు గొంతు క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ప్రభుత్వం ఇచ్చేటువంటి గృహ నిర్మాణ పథకం కింద వారికి ఇల్లును మంజూరు చేయాలని బాధితులు, పలువురు అధికారులను కోరారు. వారు ఉండేటువంటి గూడు చేదరడం తో వారి ఆర్థిక పరిస్థితి అదోగతి పాలుగా మారింది. కాగా రెవెన్యూ అధికారులు తనిఖీ చేసి ఈ యొక్క ఘటన జరగడం బాధాకరమని కడు పేద వర్గానికి చెందినటువంటి మీ కుటుంబానికి ప్రభుత్వ సహకారంగా తప్పకుండా ఆర్థిక సహాయం అందిస్తామని, స్థానిక ఎమ్మార్వో దామోదర్ ఆర్ఐ బాబులు ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు న్యాయం చేస్తామని బరవస ఇచ్చారు.

## భూ విషయంలో వివాదం... కేసు నమోదు

**ప్రజాపక్షం/శివ్వంపేట:** భూమి విషయంలో వివాదం జరగడంతో కేసు నమోదు చేసిన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మహిపాల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన బోను మానెమ్మ భర్త రాములు, అదే గ్రామానికి చెందిన గుల్లయ్యగారి మధు తండ్రి కిష్టయ్యలు ఇద్దరు కలసి గత 20 సంవత్సరాల నుంచి ఒక బావిని కొనగా ఆ బావి అర ఎకరం వరకు ఉంటుంది. ఆ బావిని పూడ్చితే వ్యవసాయం చేసుకోవచ్చని గత 10 సంవత్సరాల క్రితం ఇద్దరు కలసి సగం వరకు పూడ్చి సగం వదిలేశారు. దీంతో వర్షం పడినప్పుడల్లా ఆ గుంతలో నీరు నిల్వ ఉంటుందని ఈ నెల 1వ తేదిన మధును మానెమ్మ అడగగా మధు ఒక్కసారిగా ఆమె బూతుమాటలు తిట్టి కర్రతో కొట్టగా తీవ్ర గాయమైందన్నారు. ఈ విషయమై మానెమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/దుబ్బాక:** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో జరిగింది. దుబ్బాక ఎస్సై గంగరాజు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. లచ్చపేటకు చెందిన గూడురి రంగయ్య(60) కూలీ పని కోసం తన సైకిల్ పై రోడ్డుపై వెళ్తున్న క్రమంలో గుర్తు తెలియని ద్విచక్రవాహనం మితిమిరిన వేగంతో వచ్చి ఢీకొట్టింది. ద్విచక్రవాహనం ఆగకుండా అక్కడి నుంచి వెళ్లిపోయాడు. దీంతో రంగయ్య తలకు తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. మృతున్ని కుటుంబీకుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నేడే కౌంటింగ్...ఓట్ల లెక్కింపుపై సర్వత్రా ఉత్కంఠ

**ప్రజాపక్షం/సిద్దిపేట ప్రతినిధి/దు–బ్బాక:** లోక్ సభ ఓట్ల లెక్కింపునకు కౌంట్ డౌన్ మొదలైంది. మంగళవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గత నెల 13న జరిగిన మెదక్ పార్లమెంట్ ఎన్నికల ఓట్ల లెక్కింపు అధికారులు సర్వం సిద్ధం చేశారు. ఇటీవల ఎగ్జిట్ ఫోల్ వెల్లడి కావడంతో మరింత ఉత్కంఠ పెరిగిందని చెప్పుకోవచ్చు. గెలుపు పై ఎవరికి వారే ధీమాగా ఉన్నారు. అంచనాలకు తగ్గట్టుగానే ఫలితాలు ఉంటాయని బిజెపీ అంటుంటే..తాము తప్పకుండా గెలుస్తామని కాంగ్రెస్...బీఆర్ఎస్ పార్టీలు వ్యక్తం చేస్తున్నారు. మెదక్ పార్లమెంట్ ఫలితాలపై రాష్ట్ర వ్యాప్తంగా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మాజీ సీఎం కేసిఆర్ స్వంత జిల్లా కావడంతో అందరి చూపు మెదక్ వైపే ఉంది. మెదక్ పార్లమెంట్ పోటీలో మొత్తం 44 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. గత నెల 13న ఎన్నికలు నిర్వహించారు. ప్రధానంగా కాంగ్రెస్ బిజేపీ, బిఆర్ఎస్ మధ్యనే పోటీ ఉంటుంది. పార్లమెంట్ పరిధిలో మొత్తం ఓట్లు 18లక్షల 28వేల 210 మంది ఓటర్లు ఉండగా.. ఇందులో 13లక్షల 72వేల 894 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అందులో 6లక్షల 88వేల 854 మంది పురుషులు, 6లక్షల 83వేల 975 మంది స్త్రీలు ఉన్నారు. బిజేపీ నుంచి రఘునందన్ రావు, కాంగ్రెస్ పార్టీ నుంచి నీలం మధుముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ నుంచి మాజీ కలెక్టర్, ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డి పోటీ లో ఉన్నారు. ఎన్నికల ఫలితాలు మధ్యాహ్నం వరకు రానుంది. మెదక్ పార్లమెంట్‌లో గెలిచేంది ఎవరో అంటే ఫలితాల కోసం చివరి వరకు ఆగాల్సిందే.